క్లుప్తంగా

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

ఆత్మకూరు: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు తెలుగు పండింట్ కొత్తపల్లి మధుసూదన్‌శాస్త్రి శిష్యుడు చల్లా శ్రీనివాసులు రూ.35వేలు, హెచ్‌ఎం అనంతలక్ష్మి రూ.10వేలు చొప్పున నగదు ప్రోత్సాహకాలను డిప్యూటీ డీఈఓ కే గోపాల్ చేతుల మీదుగా గురువారం అందజేశారు. సన్నిహిత సేవా సంస్థ అధ్యక్షుడు దొడ్ల జగన్‌మోహన్ సహకారంతో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలతో పాటు 500కుపైగా మార్కులు సాధించిన మరో 8 మందికి అందజేశారు. కాగా ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు రూ.12 వేలు నగదును అందజేయనున్నట్లు మధుసూదన్‌శాస్త్రి శిష్యులు శరత్, ప్రదీప్ ప్రకటించారు.

చేజర్ల: నాగులవెలటూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో గత విద్యాసంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఎస్ జ్యోష్ణప్రియ(590),అమరేశ్వరి(588), వై చందు (508)కు పారిశ్రామికవేత్త వీ కేశవచౌదరి నగదు ప్రోత్సాహకాలను అందజేశారు.

పేద విద్యార్థికి ఆర్థిక సాయం

ఆదూరుపల్లి ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన మల్లెల సతీష్‌కు ఇంటర్మీడియట్ విద్య కోసం సోషల్ ఉపాధ్యాయుడు సిద్దన యానాది రెడ్డి రూ.40 వేలు ఆర్థిక సాయం ప్రకటించారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా తొలుత రూ.10 వేలు అందజేశారు. హెచ్‌ఎం రమేష్ బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీతారామపురం : బసినేనిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో గత విద్యాసంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నేలటూరి శివప్రసాద్‌రెడ్డి రూ.1,516, సంకతాల మౌలయ్య రూ.1,116, ముత్తంశెట్టి రమణయ్య రూ.1,016 చొప్పున నగదు అందజేశారు. అయ్యవారిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు జ్యోతి మాల కొండయ్య జ్ఞాపకార్థంగా కుటుంబ సభ్యులు బహుమతులు ప్రదానం చేశారు.

సీఐ బాధ్యతల స్వీకరణ



సంగం: సంగం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా వేమారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా పనిచేస్తున్న రవి నాయక్ బదిలీ అయ్యారు. నూతన సీఐ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు.

చేజర్ల పోలీస్ స్టేషన్ తనిఖీ

చేజర్ల: చేజర్ల పోలీస్ స్టేషన్‌ను ఆత్మకూరు డీఎస్పీ వేణుగోపాల్ గురువారం తనిఖీ చేశారు. రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు చేశారు. ఎస్సై ప్రభాకర్, సిబ్బంది ఉన్నారు.

వెంగమాంబకు పల్లకిసేవ

దుత్తలూరు: నర్రవాడ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 2007-2008 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల ఆధ్వర్యంలో వెంగమాంబకు పల్లకిసేవను గురువారం వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. పచ్చవ మల్లికార్జున, వెంగయ్య, వెంకటేశ్వర్లు, వేలూరు వెంకటరత్నం, నారపరెడ్డి అశోక్ పాల్గొన్నారు.

భూమి పూజ

సీతారామపురం : మండలంలోని రామయ్యస్వామి ఆశ్రమం వద్ద ఎంపీపీ నిధులతో చేపడుతున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ చింతరెడ్డి పద్మావతి గురువారం భూమి పూజ చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, పీఆర్ ఏఈ బాలినేని ప్రవీణ్‌కుమార్, ఆశ్రమ నిర్వాహకులు రామయ్యస్వామి పాల్గొన్నారు.



ఉదయగిరి ఎంపీడీఓ కార్యాలయంలో..



ఆత్మకూరులోని విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో..



సీతారామపురం: ఎంపీడీఓ కార్యాలయంలో..



ఆత్మకూరులోని ఇరిగేషన్ కార్యాలయంలో..



చేజర్ల: మండల పరిషత్ కార్యాలయంలో..

మహనీయుల త్యాగఫలమే స్వాతంత్య్రం

- ఆత్మకూరు ఆర్డీఓ కే మధులత
- ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు

ఆత్మకూరు: దేశ స్వాతంత్య్రం కోసం ఎందరో మహానుభావులు ప్రాణత్యాగం చేశారని, వారి త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్య్రం సిద్ధించిందని ఆత్మకూరు ఆర్డీఓ కే మధులత పేర్కొన్నారు. పట్టణంలోని వాడవాడలా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. స్వాతంత్య్ర దినోత్సవ సందేశాన్ని అందజేశారు. ఇరిగేషన్ కార్యాలయంలో ఈఈ ఆర్ వెంకటేశ్వర్లు, ఎంవీఐ కార్యాలయంలో ఎంవీఐ రాములు, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ కే వేణుగోపాల్ జాతీయ జెండాకు వందనం సమర్పించారు. సీఐ గంగాధర్, ఎస్సై ముత్యాలరావు, సిబ్బంది పాల్గొన్నారు.

- పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కౌన్సిలర్లు పెంచలయ్య, నౌషాద్‌బేగం, కామాక్షయ్యనాయుడు, నాయకులు కొండా వెంకటేశ్వర్లు, నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, కలాం, ఎస్ ప్రతాప్, జగ్రము, అశోక్, జమీర్‌బాషా, చిన్నవెంకటేశ్వర్లు, వెంగళరెడ్డి, బాలఅంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్: తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి ఆర్డీఓ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఆర్టీసీ డిపోలో డీఎం కరీమున్నీసా, మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఆత్మకూరు తహసీల్దార్ సుధీర్, ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, ఆర్ఐ పృథ్వీకుమార్, తదితరులు పాల్గొన్నారు.

చేజర్ల: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఏవీ రమణారావు, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ-2 మస్తానయ్య, చేజర్ల పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ప్రభాకర్, పంచాయతీల్లో సర్పంచ్‌లు జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. ఎంపీడీఓ విజయలలిత, ఈఓపీఆర్డీ రామయ్య పాల్గొన్నారు. మాముడూరులో ఉన్నత పాఠశాల విద్యార్థులు దేశభక్తి నాయకుల వేషధారణలతో 150 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శించారు.



జలదంకి తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ హేమంత్‌కుమార్

ఆత్మకూరు(అనుమసముద్రంపేట): ఏఎస్‌పేట మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బోయిళ్ల పద్మజారెడ్డి, ఎంపీడీఓ సీహెచ్ మోహన్ జాతీయ జెండాకు వందనం సమర్పించారు. ఈఓపీఆర్డీ భరత్, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది మనోహర్‌రెడ్డి, ఉపాధి, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

సోమశిల: అనంతసాగరం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతసాగరం, సోమశిల పోలీసు స్టేషన్లలో ఎస్సైలు సూర్యప్రకాష్‌రెడ్డి, సుబ్బారావు, తహసీల్దార్ కార్యాలయంలో వీరవసంతరావు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, ఎంపీడీఓ మధుసూదన్‌రావు, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ-2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జాతీయ జెండాకు వందనం సమర్పించారు. ఏఎస్సై మస్తాన్, కానిస్టేబుల్ శ్రీను, ప్రసాద్, వంశీ, సుమన్, బుజ్జయ్య, వరలక్ష్మి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంగం: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్య్ర దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సోమ్లానాయక్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ గోపి, సంగం పీహెచ్‌సీలో డాక్టర్ శ్రీనివాసులరెడ్డి, ఇరిగేషన్ సెక్షన్ కార్యాలయంలో ఏఈఈ బీ కృష్ణ, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ శ్రీనివాసులరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. సంగం సర్కిల్ కార్యాలయంలో సీఐ వేమారెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై నాగార్జునరెడ్డి జాతీయజెండాకు వందనం సమర్పించారు.

మర్రిపాడు: మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ స్వప్న, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గంగవరపు లక్ష్మీదేవి,ఎంపీడీఓ పరిమి నాగమణి పోలీసు స్టేషన్‌లో ఎస్సై విశ్వనాథరెడ్డి, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

ఉదయగిరి: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మూలే పద్మజావినయరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో మువ్వన్నెలా జెండాను ఎగుర వేశారు. మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలలో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.

- వింజమూరులోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలు, కార్యాలయాల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మెహన్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు. జెడ్పీటీసీ గణపం బాలకృష్ణారెడ్డి,వైస్‌ఎంపీపీ హైమావతి పాల్గొన్నారు.

కలిగిరి: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బాలకిషోర్, ఎంపీడీఓ, ఎంఈఓ, వెలుగు కార్యాలయాల్లో ఎంపీపీ మెట్టుకూరి శిరీష జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, ఎంపీడీఓ రంగసుబ్బరాయుడు, ఎస్సై సంతోష్‌రెడ్డి, ఎంఈఓ సురేష్, పీఆర్ ఏఈ రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

జలదంకి: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హేమంత్‌కుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ వెంకటరమణయ్య, ఏఓ చంద్రశేఖర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఆదిలక్ష్మి, వెలుగు కార్యాలయంలో ఏపీఎం శ్రీధర్‌రావు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ శైలజ జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు.

కొండాపురం: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుందరమ్మ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బొడ్డు అనూరాధ, ఎంపీడీఓ బ్రహ్మయ్య, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓలు రవికుమార్, ఆనందరావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై మహేంద్ర జాతీయ జెండాను ఎగురవేశారు.

దుత్తలూరు: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చేజర్ల జయంత్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ ఎన్ వెంకటసుబ్బారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. దుత్తలూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు విద్యుత్‌శాఖ ఏఈ వెంకటసుబ్బయ్య బహుమతులు ప్రదానం చేశారు.

వరికుంటపాడు: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్య్ర దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, పాఠశాలల్లో ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవవందనం సమర్పించారు. పాఠశాలల్లో వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు దాతలు బహుమతులు ప్రదానం చేశారు. పీఎంసీ చైర్మన్లు, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

సీతారామపురం : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు.



చేజర్ల: మాముడూరు ఉన్నత పాఠశాలలో..



సంగం: తహసీల్దార్ కార్యాలయంలో..



సంగం: పోలీసు స్టేషన్‌లో..



కలిగిరి: ఎంఈఓ కార్యాలయంలో..



వింజమూరు ఎంపీపీ కార్యాలయంలో..



దుత్తలూరు: తహసీల్దార్ కార్యాలయంలో..



కొండాపురం: తహసీల్దార్ కార్యాలయంలో..



ఏఎస్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో..



గాంధీకి నివాళులర్పించిన ఆత్మకూరు ఆర్డీఓ మధులత



వరికుంటపాడు: కనియంపాడు పాఠశాలలో..



సోమశిల: అనంతసాగరం పోలీసుస్టేషన్‌లో..



కలిగిరి: తహసీల్దార్ కార్యాలయంలో..



మర్రిపాడు పోలీసుస్టేషన్‌లో..



ఉదయగిరి: వ్యవసాయ కళాశాలలో..



జలదంకి: శ్రీసాయి నర్సింగ్ కళాశాలలో...

సేవలకు పట్టం

విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన పలువురు అధికారులు, సిబ్బందిని పురస్కారాలు వరించాయి. నెల్లూరులోని పోలీసు కవాతు మైదానంలో గురువారం జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి పొంగూరు నారాయణ, కలెక్టర్ ఆనంద్ పురస్కారాలను అందజేసి అభినందించారు. – సాక్షి నెట్‌వర్క్



ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది



మంత్రి నారాయణ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న, ఉదయగిరి సీఐ గిరిబాబు,



డాక్టర్ గీతారెడ్డి, కలిగిరి



ఖాజామొహిద్దీన్, దుత్తలూరు



నవీన్‌కుమార్, చిత్తలూరు, డాక్టర్

డాక్టర్ ఆయేషా, వరికుంటపాడు

డాక్టర్ గోపినాథ్, మర్రిపాడు

గోపికృష్ణ, డీటీ, దగదర్తి

పిచ్చిరెడ్డి, డీఆర్వో, ఆత్మకూరు



ఎస్ సుధాకర్, ఆత్మకూరు

నిరంజన్, వార్డెన్, రేవూరు

జానకీరాం, ఎంఈఓ, సంగం

సుకన్య, పీపీ, ఉదయగిరి

ఇంద్రసేనారెడ్డి, ఎస్సై, ఉదయగిరి



కావలి: రెడ్‌క్రాస్‌లో..



దగదర్తిలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ తాళ్లూరు



కావలి: ఆర్‌ఎస్సార్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో..



కావలి: నలంద స్కూల్‌లో..

త్రివర్ణ పతాక రెపరెపలు



కావలి: వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి



కావలి: 100 అడుగుల జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దగుమాటి



బిట్రగుంట: తహసీల్దార్ కార్యాలయంలో..



అల్లూరు: తహసీల్దార్ కార్యాలయంలో..



బిట్రగుంట: పోలీస్ స్టేషన్‌లో

కావలి: కావలి నియోజకవర్గంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేసి మిఠాయిలు పంచారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం, ఆర్‌ఎస్సార్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్య్ర దినోత్సవ సందేశాన్ని అందజేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ, కుందుర్తి శ్రీనివాసులు, గంధం ప్రసన్నాంజనేయులు, కుందుర్తి కామయ్య, సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, షేక్ మునీర్, అక్కిలిగుంట మాల్యాద్రి, షేక్ చెన్నయ్య, కలికి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- కావలి రెడ్‌క్రాస్ కార్యాలయంలో మహిళా విభాగం కన్వీనర్ పార్వతిశంకర్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కావలి రెడ్‌క్రాస్ అధ్యక్షుడు, ఆర్డీఓ వీకే శీనానాయక్ పాల్గొని జెండాను ఆవిష్కరించారు. డీఎస్పీ ఎంవీ రమణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తలసేమియా కేంద్ర భవన దాతలు అనికేపల్లి రమేష్‌రెడ్డి, ప్రశాంతి దంపతులు, ప్రముఖ మహిళా సంఘ నేతలు దుగ్గిశెట్టి హేమలత, మట్టా రజని, శనగపల్లి గీతాదేవి, లక్ష్మీకుమారి, గాదంశెట్టి విజయలక్ష్మి, రెడ్ మహిళా విభాగం సభ్యులు షమారహీం, ఉమాశర్మ, రోటరీక్లబ్ అధ్యక్షురాలు స్వర్ణలత, కావలి రెడ్‌క్రాస్ కోశాధికారి కలికి శ్రీహరిరెడ్డి, రెడ్‌క్రాస్ సభ్యులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, చెన్నంశెట్టి దినేష్, అమరా వేదగిరిగుప్త, నల్లూరు రవికుమార్, అన్నవరం హనుమకుమార్, మంగళగిరి వేణుగోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వంద అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ

పట్టణంలోని ఫైర్‌స్టేషన్ రోడ్డులో ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తన సొంత నిధులతో వంద అడుగుల జాతీయ జెండా, జాతీయ నాయకులు, కావలి కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేసిన ప్రముఖులు, ఎమ్మెల్యేలుగా సేవలందించిన వారి ఫొటోలు, 'ఐ లవ్ యూ కావలి' అనే బోర్డును ఏర్పాటు చేశారు. వీటిని విద్యార్థుల కోలాహలం నడుమ మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్రతో కలిసి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆవిష్కరించారు.

సొమ్మసిల్లిన విద్యార్థులు

వంద అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల్లో ఆరుగురు ఎండ తీవ్రతకు సొమ్మసిల్లారు. వీరిని హుటాహుటిన ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించి వైద్యం అందించారు.

- దగదర్తి మండల పరిషత్ కార్యాలయంలోఎంపీపీ తాళ్లూరు ప్రసాద్‌నాయుడు జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

బిట్రగుంట: బోగోలు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్య్ర దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేష్ బాబు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మేకల సుజాత, ఎంపీడీఓ సుబ్బారావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై భోజ్యా, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు, పాఠశాలల్లో ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు.

అల్లూరు: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ జ్యోతి, ఎంపీపీ శశిరేఖ, నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ ఫణికుమార్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రార్ లక్ష్మీప్రసన్న జాతీయ జెండాలు ఎగరవేశారు.